**Song: 1**

పల్లివి|| యేసు నీ కృపలో మము కాపాడుము దేవా

మమ్ము రక్షించి నిత్య రాజ్యములో

నడుపుము మా ప్రభువా .. నడుపుము మా ప్రభువా ||యేసు||

1. కృంగిన వేళలలో .. అలసిన సమయములో

నా చేయి విడువకను .. నన్ను నిలబెట్టు

నన్ను నీ అత్మతో పూర్ణముగా చేసి

నిలుపుము జ్యోతివలె .. నిలుపుము జ్యోతివలె ||యేసు||

2. సిలువను మోసికొని .. సువార్తను చాటింప

విలువగు నీ శక్తిచే .. నిత్యము నడిపించు

యేసు నీ రాకలో .. నిన్నెదుర్కొనుటకు

నీ కృపనీయుమయా .. నీ కృపనీయుమయా ||యేసు||

**Song: 2**

జయము నిచ్చు దేవునికి

కొట్ల కొట్ల స్తొత్రమ్

జీవమిచ్చిన యేసు రాజునకు

జీవితమంత స్తొత్రమ్

హల్లెలుయ హల్లెలుయ పాడెదం

అనంద ధ్వని తొ సాగెదం (2)

1. నీతి కరముచె...తాకి నడుపును (2)

డెవుడె మా బాలం

దెనికి భయపడమ్

ఆఆఆఆఆ.అహ్హా

డెవుడె మా బలం దెనికి భయపడమ్ || జయము ||

2. అద్భుత దేవుడు స్రుష్టి కారకుడు (2)

యుద్ధములొ ప్రవీనుడు - రక్షకుడు

జయించును

ఆఆఆఆఆఆఆ.ఆః

యుద్ధములో ప్రవీనుడు - రక్షకుడు

జయించును || జయము ||

3. నిజమైన దేవుడు సత్యవంతుడు (2)

కాపాడు వాడు కునుకడు నిద్రించడు

ఆఆఆఆఆఆ ఆః

కాపాడు వాడు కునుకడు నిద్రించడు || జయము ||

## Song : 3

పల్లవి: దేవుఁడే నా కాశ్రయంబు - దివ్యమైన దుర్గము = మ-హా వినోదుఁ

డాపదల స-హాయుఁడై నన్ బ్రోచును - అభయ - మభయ - మభయ

మెప్పు - డానంద - మానంద - మానంద మౌఁగ ||దేవుఁడే||

1. పర్వతములు కదిలిన నీ - యుర్వి మారుపడినను = సర్వమున్ గోషిం

చుచు నీ - సంద్ర ముప్పోంగినన్ - అభయ - మభయ - మభయ ||దేవుఁడే||

2. దేవుఁ డెప్డు తోడుగాఁగ - దేశము వర్ధిల్లును = ఆ - తావు నందు

ప్రజలు మిగుల - ధన్యులై వసింతురు - అభయ - మభయ - మభయ ||దేవుఁడే||

3. రాజ్యముల్ కంపించిన భూ - రాష్ట్రముల్ ఘషించిన = పూజ్యుఁడౌ

యెహోవ పైరిఁ - బూని సంహరించును అభయ - మభయ - మభయ ||దేవుఁడే||

## Song : 4

పల్లవి: ఈ సాయంకాలమున - యేసు ప్రభో వేఁడెదము = నీ సుదయారస

మొల్కు - నిత్యంబు మముఁ గావు ||మి||

1. చెడ్డ కలల్ రాకుండ - నడ్డగించుమి ప్రభో = బిడ్డలము రాత్రిలో -

భీతిఁ బాపుము తండ్రీ ||యీ||

2. దుష్టుండౌ శోధకునిఁ - ద్రొక్కుటకు బలమిమ్ము = భ్రష్టత్వమున

మేము - పడకుండఁ గాపాడు ||మి||

3. నీ యేక పుత్రుండౌ - శ్రీయేసు నామమున = సాయంప్రార్థన లెల్ల -

సరగ నాలించుమా ||యీ||

**Song : 5**

పల్లవి : జీవపుదాత నా హృదయములోనికి రా

నూతన వెలుగు నూతన యనుభవ మందరికి నిమ్ము

1. నూతన జన్మమును మా కొసగి - నూతనముగ మము చేయన్

నూతన ఆత్మ హృదయము నిమ్ము - నిను నే స్తుతియింపన్ ..జీవ..

2. నూతన వ్యక్తిగచేయుము ప్రభువా - లోకము చూచునట్లు

నూతన వస్త్రాహారము లిచ్చి - సుందరునిగ చేయుము ..జీవ..

3. నూతన వాక్కులను మాకొసగి - నూతన గీతము నేర్పు

నూతన రాగమును మా కొసగి - నిత్యము స్తుతి పొందుము ..జీవ..

**Song : 6**

పల్లవి: గగనము చీల్చుకొని యేసు ఘనులను తీసుకొని

వేలాది దూతలతో భువికి వేగమె రానుండె

1. పరలోక పెద్దలతో పరివారముతో కదలి

ధరసంఘ వధువునకై తరలెను వరుడిదిగో ..గగనము..

2. మొదటగను గొఱ్ఱెగను ముదమారగ వచ్చెను

కొదమసింహపురీతి కదలెను గర్జనతో ..గగనము..

3. కనిపెట్టు భక్తాళీ కనురెప్పలో మారెదరు

ప్రధమమున లేచెదరు పరిశుద్ధులు మృతులు ..గగనము..

**Song : 7**

పల్లవి : మార్గము చూపుము ఇంటికి - నాతండ్రి యింటికి

మాధుర్య ప్రేమ ప్రపంచము - చూపించు కంటికి ||2||

1. పాప మమతలచేత పారిపోయిన నాకు - ప్రాప్తించెక్షామము

పశ్చాత్తాపమునొంది తండ్రి క్షమగోరుచు - పంపుము

క్షేమము - ప్రభునీదు సిలువ ముఖము చెల్లనినాకు -

పుట్టించే ధైర్యము ..మా..

2. ధనమే సర్వంబనుచు సుఖమే స్వర్గంబనుచు - తండ్రిని వీడితి
ధరణీభోగములెల్ల బ్రతుకు ధ్వంసముజేయ - దేహి
నినుచేరితి - దేహి అని నీవైపు చేతులెత్తిననాకు -
దారినిజూపుము ..మా..

3. దూరదేశములోన బాగుండుననుకొనుచు - తప్పితి మార్గము
తరలిపోయిరి నేను నమ్మిన హితులెల్ల - తరిమే దారిద్ర్యము
దాక్షిణ్యమూర్తి నీదయ నాపై కురిపించి - ధన్యుని
జేయుము ..మా..

**Song : 8**

పల్లవి : కృపామయుడా నీలోన ||2||
నివసింపజెసినందునా ఇదిగో నాస్తుతుల సింహాసనం నీలో

1. ఏ అపాయము నా గుడారము సమీపించనీయక
నా మార్గములన్నిటిలో నీవే ఆశ్రయమైనందున ..కృపా..

2. చీకటినుండి వెలుగు లోనికి - నన్ను పిలిచిన తేజోమయా
రాజ వంశములో - యాజకత్వము చేసెదను ..కృపా..

3. నీలో నిలచి ఆత్మ ఫలములు - ఫలియించుట కొరకు
నాపైన నిండుగా - ఆత్మ వర్షము క్రుమ్మరించు ..కృపా..

**Song : 9**

పల్లవి|| హల్లెలూయ స్తుతి మహిమ - ఎల్లప్పుడు దేవుని స్తుతించెదము
ఆ.......హల్లెలూయ, హల్లెలూయ, హల్లెలూయ .

1. ఆల సైన్యములకు అదిపతియైన ఆ దేవుని స్తుతించెదము
అల సాంద్రములను దాటించిన ఆ యెహోవాను స్తుతించెదము
(హల్లె)

2. ఆకాశము నుండి మన్నాను పంపిన దేవుని స్తుతించెదము
బండ నుండి మధుర జలమును పంపిన ఆ దేవుని స్తుతించెదము
(హల్లె)

**Song : 10**

1. హల్లెలూయ యేసు ప్రభున్ ఎల్లరు స్తుతియించుడి
   వల్లభుని చర్యలను తిలికించి స్తుతియించుడి
   బలమైన పనిచేయు బలవంతుని స్తుతియించుడి
   ఎల్లరిని స్వీకరించు యేసుని స్తుతియించుడి

పల్లవి : రాజుల రాజైన యేసురాజు భూజనులనేలున్
హల్లెలూయా, హల్లెలూయా దేవుని స్తుతియించుడి

2. తంబురతోను వీణతోను ప్రభువుని స్తుతియించుడి
   పాపమును రక్తముతో తుడిచెను స్తుతియించుడి
   బూరతోను తాళముతో మ్రోగించి స్తుతియించుడి
   నిరంతరము మారని యేసుని స్తుతియించుడి ..రా..

3. సూర్యచంద్రులార ఇల దేవుని స్తుతియించుడి
   హృదయమును వెలిగించిన యేసుని స్తుతియించుడి
   అగ్నివడగండ్లార మీరు కర్తను స్తుతియించుడి
   హృదయమును ఛేదించిన నాధుని స్తుతియించుడి .. రా..

**Song : 11**

పల్లవి: జీవితాంతము వరకు నీకే - సేవ సల్పుదునంటివి = నీవు నాతోనుండి
ధైర్యము - నిచ్చి నడుపుము రక్షకా ..జీవితాం..

1. ఎన్ని యాటంకంబులున్నను - ఎన్ని భయములు కల్గిన = అన్ని
   పోవును నీవు నాకడ - నున్న నిజమిది రక్షకా ..జీవితాం..

2. అన్ని వేళల నీవు చెంతనె - యున్న యను భవమియవె = తిన్నగా
   నీ మార్గమందున - పూనినడచెద రక్షకా ..జీవితాం..

3. నేత్రములు మిరుమిట్లు గొలిపెడి - చిత్రదృశ్యములున్నను = శత్రువగు
   సాతాను గెల్వను చాలు నీ కృప రక్షకా ..జీవితాం..

**Song : 12**

పల్లవి: అత్యున్నత సింహాసనముపై ఆసీనుడపైన దేవా

అత్యంత ప్రేమా స్వరూపివి నీవే ఆరాధింతుము నిన్నే
ఆహాహా హల్లెలూయా...ఆహాహా ఆమెన్...(8 సార్లు)

1. ఆశ్చర్యకరుడా స్తోత్రం..ఆలోచనా కర్త స్తోత్రం
బలమైన దేవా..నిత్యుడవగు తండ్రీ
సమాధాన అధిపతీ స్తోత్రం ..ఆహాహా..

2. కృపా సత్య సంపూర్ణుడా స్తోత్రం
కృపలో రక్షించితివే స్తోత్రం
నీ రక్తమిచ్చి విమోచించి నావే
నా రక్షణా కర్తా స్తోత్రం ..ఆహాహా..

3. ఆమేన్ అనువాడా స్తోత్రం..అల్ఫాఒమేగా స్తోత్రం
అగ్ని జ్వాలల వంటి కన్నులు గలవాడా
అత్యున్నతుడా స్తోత్రం ..ఆహాహా..

**Song : 13**

పల్లవి: నీతిగల యెహోవ స్తుతి మీ యాత్మతో నర్పింపుడి దాతయౌ
మన క్రీస్తు నీతినిదాల్చుకొని సేవింపుడి ..నీతి..

1. చదల బుడమియు రవియు జలధియు నదులు గిరులును
జక్కగా సదమలంబగు దైవనామము సర్వదానుతిజేయను ..నీతి..

2. సర్వశక్తుని కార్యముల కీ సర్వరాజ్యములన్నియు గర్వమును
విడి తలలు వంచుచు నుర్వి నుతిజేయను ..నీతి..

3. గీత తాండవ వాద్యములచే బ్రీతిపరచెడు సేవతో
పాతకంబులు పరిహరించెడు దాతనే సేవించుడి ..నీతి..

**Song : 14**

పల్లవి: నిన్నె ప్రేమింతును - నిన్నె ప్రేమింతును (2)
నీ సన్నిధిలో మోకరించి - నీ ఆత్మలోనె సాగెదా
నిరసించక నే సాగెదా - నే వెనుదిరుగా (2)

1. నిన్నె సేవింతును - నిన్నే సేవింతును (2)

నీ సన్నిధిలో మోకరించి - నీ ఆత్మలోనె సాగెదా
నిరసించక నే సాగెదా - నే వెనుదిరుగా (2)

2. నిన్నె ప్రార్ధింతును - నిన్నే ప్రార్ధింతును (2)
నీ సన్నిధిలో మోకరించి - నీ ఆత్మలోనె సాగెదా
నిరసించక నే సాగెదా - నే వెనుదిరుగా (2)

3. నిన్నె స్తుతియింతును - నిన్నే స్తుతియింతును (2)
నీ సన్నిధిలో మోకరించి - నీ ఆత్మలోనె సాగెదా
నిరసించక నే సాగెదా - నే వెనుదిరుగా (2)

**Song : 15**

పల్లవి: ఆశ్చర్యమైన ప్రేమ కల్వరిలోని ప్రేమ
మరణము కంటె బలమైన ప్రేమది
నన్ను జయించె నీ ప్రేమ

1. పరమును వీడిన ప్రేమ ధరలో
పాపిని వెదకిన ప్రేమ
నన్ను కరుణించి అదరించి
సేదదీర్చి నిత్యజీవమిచ్చె ..ఆశ్చర్య..

2. పావన యేసుని ప్రేమ సిలువలో
పాపిని మోసిన ప్రేమ
నాకై మరణించి జీవమిచ్చి
జయమిచ్చి తన మహిమ నిచ్చె ..ఆశ్చర్య..

3. నా స్థితి జూచిన ప్రేమ నాపై
జాలిని జూపిన ప్రేమ
నాకై పరుగెత్తి కౌగిలించి
ముద్దాడి కన్నీటిని తుడిచే ..ఆశ్చర్య..

**Song : 16**

పల్లవి: నా ప్రాణ ప్రియుడా యేసురాజా - అర్పింతును నా హృదయార్పణ

విరిగినలిగిన ఆత్మతోను - హృదయపూర్వక ఆరాధనతో సత్యముగా

1. అద్భుతకరుడా ఆలోచన - ఆశ్చర్యసమాదాన ప్రభువా - బలవంతుడా
   బహుప్రియుడా - మనోహరుడా మహిమరాజా - స్తుతించెదన్ ..నా..
2. విమోచన గానములలో - సౌందర్య ప్రేమస్తుతులతో - నమస్కరించి
   అరాధింతున్ - హర్షింతును నే పాడెదను నాప్రభువా ..నా..
3. గర్భమున పుట్టిన బిడ్డను - కరుణించక తల్లిమరచునామరచినగాని
   నీ వెన్నడు - మరువవు విడివవు ఎడబాయవుకరుణరాజా ..నా..

**Song : 17**

పల్లవి: రాజాధి రాజా రారా - రాజులకు రాజువై రారా - రాజయేసు రాజ్య
మేల రారా - రవికోటితేజ యేసురారా ||

ఓ... మేఘ వాహనంబుమిద వేగమే - ఓ...మించు వైభవంబుతోడ
వేగమే ..రాజాధి..

1. ఓ...భూజనంబులెల్ల తేరిచూడగా - ఓ...నీ జనంబు స్వాగతంబు
   నీయగా = నీ రాజ్యస్థాపనంబుసేయ - భూరాజులెల్ల గూలిపోవ - భూమి
   యాకసంబు మారిపోవ - నీ మహా
   ప్రభావమునవేగ ..రాజాధి..
2. ఆ...ఆకసమున దూత లార్భటింపగా - ఆ...ఆదిభక్తి సంఘుసమేతం
   బుగా = ఆకసంబు మధ్యవీధిలోన - ఏకమై మహాసభజేయ - యేసునాధ! నీదు
   మహిమలోన - మాకదే
   మహానందమౌగ ..రాజాధి..
3. ఓ...పరమ యెరుషలేము పుణ్యసంఘుమా - ఓ...గొటియపిల్ల క్రీస్తు
   పుణ్యసంఘుమా - పరమదూతలార! పౌలపోస్తులార! పెద్ద
   లారా! గొటియపిల్ల యేసురాజు పేర - క్రొత్త గీతమెత్తి
   పాడరారా ..రాజాధి..

**Song : 18**

1. ఇమ్మానుయేలు రక్తము

3. నీయొక్క పాప మట్టిదే

ఇంపైన యూటగు
ఓ పాపి! యందు మున్గుము
పాపంబు వోవును.

||యేసుండు నాకు మారుగా
ఆ సిల్వఁ జావఁగా
శ్రీయేసు రక్త మెప్పుడు
స్రవించు, నాకుఁగా ||

2. ఆ యూట మన్గి దొంగయు
హా! శుద్ధుఁ డాయెను
నేనట్టి పాపి నిప్పుడు
నేనందు మున్గుదు.

నిర్మాల మౌటకు
రక్షించు గొఱ్ఱెపిల్ల నీ
రక్తంబె చాలును.

4. నా నాధు రక్తమందున
నే నమ్మి యుండినన్
నా దేవుని నిండు ప్రేమ
నే నిందుఁ జూచెదన్.

5. నా యా యుష్కాల మంతట
నా సంతసం బదే
నా క్రీస్తుయొక్క రొమ్మునన్
నా గాన మిద్దియే.

**Song: 19**

పల్లవి|| పాడెదము వేడెదము యేసునామము
వేడెదము కొనియాడెదము క్రీస్తునామము

1. ఈ లోక మందునా అంధకార మందునా
దేవా నీవె నాకు దివ్యమైన జ్యోతివి ..పాడె..
2. శ్రమలెన్ని వచ్చినా బాధలెన్ని చుట్టినా
దేవా నీవె నాకు ఆశ్రయము దుర్గం ..పాడె..
3. ఈ లోక ఆశలన్ విడనాడే మనస్సును
దేవానీవేనాకు దయచేయుమూ దినదినం ..పాడె..

**Song: 20**

పల్లవి|| తర తరాలలో, యుగయుగాలలో, జగజగాలలో
దేవుడు...దేవుడు..యేసేదేవుడు ఆ...ఆ...ఆ...ఆ
హల్లెలూయ..హల్లెలూయ..హల్లెలూయ....

1. భూమిని పుట్టింపక మునుపు లోకము పునాది లేనపుడు ..దేవుడు..
2. సృష్టికి శిల్పకారుడు జగతికి అదిసంభూతుడు ..దేవుడు..

3. తండ్రి కుమార ఆత్మయు ఒకటైయున్నా రూపము ..దేవుడు..

**Song: 21**

పల్లవి: రండి సువార్త సునాదముతో - రంజిల్లు సిలువ నినాదముతో
తంబుర సితార నాదముతో - ప్రభుయేసు దయానిధి సన్నిధికి

1. యేసే మానవజాతి విలాసం - యేసే మానవ నీతి వికాసం
యేసే పతిత పావననామం - భాసుర క్రైస్తవ శుభనామం ..రండి..
2. యేసే దేవుని ప్రేమ స్వరూపం - యేసే సర్వేశ్వర ప్రతిరూపం
యేసే ప్రజాపతి పరమేశం - ఆశ్రిత జనముల సుఖవాసం ..రండి..
3. యేసే సిలువను మోసిన దైవం - యేసే ఆత్మల శాశ్వతజీవం
యేసే క్షమాపణ యధికారం - దాసుల ప్రార్థన సహకారం ..రండి..

**Song: 22**

పల్లవి: యెహోవా నీ నామము - ఎంతో బలమైనది ||2||

1. మోషే ప్రార్థింపగ - మన్నాను కురిపించితివి
యెహోషువ ప్రార్థింపగ - సూర్య చంద్రులనాపితివి ..యె..
2. నీ ప్రజల పక్షముగా - యుద్ధములు చేసినదేవా
అగ్నిలో పడవేసినా - భయమేమి లేకుండిరి ..యె..
3. సింహాలబోనైనను - సంతోషముగ వెళ్ళిరి
ప్రార్థించినవెంటనే - రక్షించె నీహస్తము ..యె..

**Song : 23**

పల్లవి: నీ ధనము నీ ఘనము ప్రభు యేసుదే
నీ దశమ భాగము నీయ వెనుదీతువా

1. ధరలోన ధన ధాన్యములు నీయగా కరుణించి కాపాడి రక్షింపగా
పరలోక నాధుండు నీకీయగా మరి యేసు కొరకీయ వెనుదీతువా ..నీ..
2. పాడిపంటలు ప్రభువు నీకీయగా కూడు గుడ్డలు నీకు దయచేయగా
వేడంగా ప్రభు యేసు నామంబున గడువేల ప్రభుకీయ నో క్రైస్తవా ..నీ..

**Song : 24**

1. సర్వచిత్తంబు నీదేనయ్యా - స్వరూపమిచ్చు కుమ్మరివే = సారెపై
నున్న మంటినయ్యా - సరియైన పాత్రన్ జేయుమయ్యా - సర్వేశ్వరా
నేరిక్తుండను సర్వదా నిన్నే సేవింతును ||సర్వ||
2. ప్రభూ! సిద్ధించు నీ చిత్తమే - ప్రార్థించుచుంటి నీ సన్నిధి = పరి
కింపు నన్నీదివసంబున - పరిశుభ్రమైన హిమముకన్న - పరిశుద్ధున్ జేసి
పాలింపుమా - పాపంబుబోవ నను గడుగుమా ||సర్వ||
3. నీ చిత్తమే సిద్ధించు ప్రభూ - నిన్నే ప్రార్థింతు నా రక్షకా = నీచమౌ
గాయముల చేతను - నిత్యంబు కృంగి అలసియుండ - నిజమైన సర్వశక్తుం
డవే - నీచేతబట్టినన్ రక్షింపుమా ||సర్వ||

**Song : 25**

పల్లవి: ఎన్ని తలచినా ఏది అడిగినా
జరిగేది నీ చిత్తమే ప్రభువా జరిగేది నీ చిత్తమే (2)
నీ వాక్కుకై వేచియుంటినీ - నా ప్రార్థన ఆలకించుమా
ప్రభువా నా ప్రార్థన ఆలకించుమా ||ఎన్ని||

1. నా రక్షణ కొరకై నీరక్తము కార్చి - నా పాపపు భారమంతా తొలగించితివి
ఘనత మహిమయూ నీకే చెల్లును - నా స్తోత్రములందుకో ప్రభూ
ప్రభువా నా స్తోత్రములందుకో ||ఎన్ని||
2. నీతోడు లేక నీ నీడ లేక - ఇలలోన ఏ ప్రాణి నిలువ లేదు
అడవి పువ్వులే నీ ప్రేమ పొందగా - నీ ప్రేమతో నన్ను నింపుమా
ప్రభువా నీ ప్రేమతో నన్ను నింపుమా ||ఎన్ని||
3. నా ఇంటిదీపం నీవేనని తెలిసి - నా హృదయం నీకొరకు పదిలపరచితిన్
ఆరిపోయినా నా వెలుగుదీపము - వెలిగించుము నీ ప్రేమతో
ప్రభువా వెలిగించుము నీ ప్రేమతో ||ఎన్ని||

**Song : 26**

పల్లవి: ప్రియ యేసు నిర్మించితివి - ప్రియమార నా హృదయం

ముదమార వసియించు నా - హృదయాంతరంగమున

1. నీ రక్త ప్రభావమున - నా పాప హృదయంబును
   పవిత్రపరచుము తండ్రీ - ప్రతిపాపమును కడిగి
2. అజాగరూకుడనైతి - నిజాశ్రయము విడిచి
   కరుణారసముతో నాకై - కనిపెట్టితివి తండ్రి
3. వికసించె విశ్వాసంబు - వాక్యంబును చదువగనే
   చేరితి నీదుదారి - కోరి నడిపించుము

**Song : 27**

పల్లవి: స్తోత్రించి కీర్తింతుము - ఘనపరచెదము - కొనియాడెదము
ఆదరించి కాపాడువాడు - యీ డేర్చువాడు ||స్తో||

1. మనకింతవరకు సహాయపడెన్ - తానప్పగించుకొనె మనకై
   మనల నడిపెను సుఖముగను
   తనదు సత్యము నేర్పించి - కనుపాపప కాచె ఆఆఆ
2. ఈ ధరలోని నరులలో - యధార్థ హృదయులకు
   ముదమున తన చిత్తము తెలుపున్
   పదిలముగా ప్రభు కన్నులు - పృధివిని పరుగెత్తున్ ఆఆఆ
3. అన్ని సమయములలో కన్నులతో బోధించును
   నన్ను మార్చెను తప్పినన్
   పన్నుగ హృదయము నాదరించె అన్న గురు యేసు ఆఆఆ

**Song : 28**

పల్లవి|| యేసు రక్తము రక్తము రక్తము
అమూల్యమైన రక్తము నిష్కళంకమైన రక్తము (2)

1. ప్రతి ఘోర పాపమును కడుగును మన యేసయ్య రక్తము (2)
   బహు దుఃఖములో మునిగెనే చెమట రక్తముగా మారెనే (2)
   ||యేసు రక్తము||
2. మన స్సాక్షిని శుద్ధి చేయును మన యేసయ్య రక్తము (2)

మన శిక్షను తొలగించెను సంహారమునే తప్పించెను (2)

||యేసు రక్తము||

3. మహా పరిశుద్ధ స్థలములో చేర్చును మన యేసయ్య రక్తము (2)

మన ప్రధాన యాజకుడు మనకంటె ముందుగ వెళ్ళెను (2)

||యేసు రక్తము||

**<u>Song : 29</u>**

పల్లవి|| నీ చేతితో నన్ను పట్టుకో - నీ ఆత్మతో నన్ను నడుపు

శిల్పిచెతిలో శిలను నేను - అనుక్షణము నన్ను చెక్కుము

1. అంధకార లోయలోన - సంచరించిన భయములేదు

నీ వాక్యము శక్తిగలది - నాత్రోవకు నిత్యవెలుగు ||నీ||

2. ఘోరపాపిని నేను తండ్రి - పాప యూబిలో పడియుంటిని

లేవనెత్తుము శుద్ధిచేయుము - పొందనిమ్ము నీదుప్రేమను ||నీ||

3. ఈ భువిలో రాజు నీవే - నా హృదిలో శాంతినీవే

కుమ్మరించుము నీదు ఆత్మను - జీవితాంతము సేవచేసెదన్ ||నీ||

**<u>Song : 30</u>**

పల్లివి|| దేవా నీ ఆవరణం - మాకెంతో శ్రేయకరం

ఒక ఘడియ ఇచట - గడుపుట మేలు

వేయి దినముల కంటెను

1. అద్భుత కార్యములు - జరిగించు దేవుడవు

అనవరతము నీ - మహితములు పొగడ

ఆత్మలో నిలుపుమయా

ఆత్మతో సత్యముతో - ఆరాధించగ మనసుతో

అల్ఫాఓమెగయు - ఆత్మారూపుడవు

ఆనందించగ నీవడిలో

2. అత్యంత పరిశుద్ధమా - నీదు గుడారమున

నివసించుటకు - యోగ్యత నొసగిమమ్ము

హెచ్చించితివి నీదయన్

జుంటి ధారలకన్నను - తేనె మధురిమ కన్నను

శ్రేష్ఠమౌనీదు - వాక్కుల చేత

మము తృప్తి పరుచుమయ్యా

3. పరిశుద్ధ సన్నిధిలో - పరిశుద్ధాత్ముని నీడలో

పరిపూర్ణ హృదయముతో పరివర్తనముతో

ప్రభునే ప్రస్తుతించెదం

మాదేహమే ఆలయం - కావాలి నీకే నిలయం

ప్రాణ ప్రియడవు - పదముల చేరి

పానార్పణము జేతుము

**Song : 31**

పల్లవి: నీవు చేసిన ఉపకారములకై నేనేమి అర్పింతును

ఏడాది కోడెలనా - వేలాది పొట్టేళ్ళనా?

1. వేలాది నదులంత విస్తారతైలము - నీకిచ్చిన చాలునా

గర్భఫలమైన నా జేష్ఠపుత్రుని - నీకిచ్చిన చాలునా ||నీవు||

2. మరణ పాత్రుడనైయున్న నాకై - మరణించితివ సిల్వలో

కరుణజూపి నీ సిల్వ మార్గాన - నడిపించుమో యేసయ్యా ||నీవు||

3. విరిగి నలిగిన బలియాగములకై - నా హృదయ మర్పింతును

రక్షణ పాత్రను చేబూని నిత్యము - నిను వెంబడించెదను ||నీవు||

**Song : 32**

పల్లవి: నీ స్వరము వినిపించు ప్రభువా - నీ దాసుడాలకించున్

నీ వాక్యమును నేర్పించు - దానియందు నడుచునట్లు నీతో

1. ఉదయమునే లేచి నీస్వరము వినుట - నాకు ఎంతో మధురము

దినమంతటి కొరకు ననుసిద్ధపరచు - రక్షించు ఆపదల నుండి(2) ||నీ||

2. నీ వాక్యము చదవి నీ స్వరము వినుచు - నేను సరిజేసుకొందు

నీ మార్గములో నడుచునట్లుగా - నేర్పించుము ఎల్లప్పుడు (2) ||నీ||

3. భయ భీతులలో తుఫానులలో - నీ స్వరము వినిపించుము
అభయమునిమ్ము ఓ గొప్పదేవా - ధైర్యపరచుము నన్ను (2) ||నీ||

**Song : 33**

వందనం బొనర్తుమో ప్రభో ప్రభో - వందనం బొనర్తుమో ప్రభో
ప్రభో = వందనంబు తండ్రి, తనయ, శుద్ధాత్ముఁడా - వందనంబు లందు కో
ప్రభో ||వందనం||

1. ఇన్ని నాళ్లు ధరను మమ్ముఁ బ్రోచియుఁ - గన్న తండ్రి మించి యెపుడు
గాచియు = ఎన్నలేని దీవెన - లిడు నన్ను యేసువా - యన్ని రెట్లు
స్తోత్రము లివిగో ||వందనం||
2. ప్రాత వత్సరంపుఁ బాప మంతయుఁ - బ్రీతిని మన్నించి మమ్ముఁ
గావుము = నూత నాబ్దమునను నీదు - నీతి నొసంగు మా - దాత క్రీస్తు నాధ
రక్షకా ||వందనం||
3. దేవ మాదు కాలుసేతు లెల్లను - సేవకాళి తనువు దినము లన్నియు
నీ వొసంగు పెండి, పసిడి - జ్ఞాన మంత నీ - సేవకై యంగీకరించుమా ||వందనం||

**Song : 34**

దేవునికి స్తోత్రముగానము చేయుటయే మంచిది
మనమందరము స్తుతిగానము చేయుటయే మంచిది

1. యెరుషలేము యెహోవాయే - కట్టుచున్నవాడని
ఇశ్రాయేలీయులను - పోగుచేయువాడని ||దేవునికి||
2. గుండె చెదిరినవారిని - బాగు చేయువాడని
వారి గాయము లన్నియు - కట్టుచున్నవాడని ||దేవునికి||
3. నక్షత్రముల సంఖ్యను - ఆయనే నియమించెను
వాటికన్నియు పేరులు - పెట్టుచున్నవాడని ||దేవునికి||

**Song : 35**

నడిపించు నా నావ - నడిసంద్రమున దేవా

నవజీవన మార్గమున - నా జన్మ తరియింప

1. నాజీవిత తీరమున - నా యపజయ భారమున
   నలిగిన నా హృదయమున - నడిపించుము లోతునకు
   నాయాత్మ విరబూయ - నాదీక్ష ఫలియింప
   నా నావలో కాలిడుము - నా సేవ జేకొనుము ||నడి||

2. రాత్రంతయు శ్రమపడిన - రాలేదు ప్రభూ జయము
   రహదారులు పెదకినను రాదాయెను ప్రతిఫలము
   రక్షించు నీ సిలువ - రమణీయ లోతులలో
   రతనాలను పెదకుటలో - రాజిల్లు నా పడవ ||నడి||

3. ఆత్మార్పణ చేయకయే - ఆశించితి నీ చెలిమి
   అహమును ప్రేమించుచునే - అరసితి ప్రభు నీ కలిమి
   ఆశ నిరాశాయె - ఆపేద సెదురాయె
   ఆధ్యాత్మిక లేమి గని - అల్లాడె నా వలలు ||నడి||

**Song : 36**

1. నారక్షకుని వెంబడింతు నన్నిటిన్
   ఘురమైన కొండలైన జంకొందను
   సురక్షితంబుగాను నేను వెళ్లుదున్
   బరమ కిరీట మొందువరకు

||యేసున్ నేను ఎన్నఁడెన్నడును
ఆసతో నన్నిటన్ వెంబడింతును
భాసురంబౌ ప్రభు వెంట కన్నుల్
మూసికొనియెక్కఁడేని వేళ్లుదున్||

2. నా యేసు తోడ వెళ్లుచుందు సెల్లడన్
   ప్రయాసమైన లోయలైన భయపడన్
   దయఁ జూపు యేసు నన్ను వెంబడించుచో
   భయ మేల భువనంబులోఁ దగన్

3. నా కాల మెల్ల యేసునందు నమ్ముదున్

భీకరంపువార్ధియైన నేదాటుదున్
నా కర్తతోడనెందునైన నేగుదున్
నాక మెక్కితండ్రిఁజూచువరకున్

**Song : 37**

పల్లవి|| క్రీస్తే సర్వాధికారి - క్రీస్తే మోక్షాధికారి
క్రీస్తే మహోపకరి - క్రీస్తే ఆ సిల్వధారి ||

1. ముక్తి విధాతనేత - శక్తి నొసంగుదాత
భక్తి విలాపశ్రోత - పరమంబు వీడె గాన ||క్రీ||
2. దివ్యపథంబురోసి - దైవంబు తోడుబాసి
దాసుని రూపుదాల్చి - ధరణి కేతెంచెగాన ||క్రీ||
3. శాశ్వత లోకవాసి - సత్యామృతంపురాశి
శాప భారంబు మోసి - శ్రమల సహించెగాన ||క్రీ||

**Song : 38**

పల్లవి: రుచి చూచి ఎరిగితిని యెహోవా ఉత్తముడనియు
రక్షకు నాశ్రయించి నే ధన్యుడనైతిని

1. గొప్పదేవుడవు నీవే స్తుతులకు పాత్రుడ నీవే
తప్పక ఆరాధింతు దయాళుడవు నీవే
2. మహోన్నతుడవగు దేవా ప్రభావము గలవాడా
మనసార పొగడెదను నీ ఆశ్చర్యకార్యములన్
3. మంచితనము గలదేవా అతి శ్రేష్ఠుడవు అందరిలో
ముదమార పాడెద నిన్ను అతి సుందరుడవనియు

**Song : 39**

1. పరమజీవము నాకు నివ్వ - తిరిగి లేచెను నాతో నుండ
నిరంతరము నన్ను నడిపించును - మరల వచ్చి యేసు కొని పోవును ||యేసు||

ప|| యేసు చాలును - యేసు చాలును

యే సమయమైన యే స్థితికైన
నా జీవితములో యేసు చాలును

2. సాతాను శోధనలధికమైన - సొమ్మసిల్లక సాగి వెళ్ళెదను
లోకము శరీరము లాగినను - లోబడక నేను వెళ్ళెదను ||యేసు||

3. పచ్చిక బయలులో పరుండజేయున్ - శాంతి జలము చెంత
నడిపించును - అనిశము ప్రాణము తృప్తిపరచున్ - మరణ
లోయలో నన్ను కాపాడును ||యేసు||

**Song : 40**

పల్లవి|| దేవా - దివ్యానంత ప్ర - భావ - మాంపాహి ఘన యె - హోవా =
స్థావర జంగమ - సహిత నిఖిల జగ - దావన పావన - భావ నిరంతర
||దేవా||

1. సార - కారుణ్యపారా - వారా - సర్వజ్ఞ నిర్వి - కారా - యేసు
నమావ - తారా - దీన జనోప - కారా = ఘురమైన సం - సారటవిఁ
బడి - దారిఁ గనని ననుఁ - జేరఁబిలిచితివి ||దేవా||

2. అక్షీ - ణ విభవానంద - మోక్ష - రాజ్య మహిమా - ధ్యక్ష - సంతత
సుజన రక్షా - కపట దుర్మనుజ - శిక్షా = పక్ష విపక్ష వి - లక్షణ రహిత
క - టాక్షము నాదెస - దీక్షను నిలుపవె ||దేవా||

3. సుంద - రాశ్చర్య గుణ - బృందా - బంధుర నిత్యా - నందా - సాధు
సజ్జన వంద్యా - ఖండిత కలుష బృందా = మంద మతిని నా -
డెందము కడుఁదెలి - వొందఁ జేసి నీ - యందు నిలుపఁ గదె ||దేవా||

**Song : 41**

పల్లవి|| కుమ్మరీ ఓ కుమ్మరీ - జగదుత్పత్తిదారీ
జిగటమన్నై నా వంక - చల్లగ చూడుమయ్యా.....

1. పనికిరాని పాత్రనని - పారవేయకుమా - పొంగిపొరలు
పాత్రగా జేసి - నన్ను నింపుమా - సువార్తలోని పాత్రలన్నీ -
శ్రీ యేసున్ పొగడుచుండ - సాక్షిగ నుండు

పాత్రగజేసి - సత్యముతో నింపుము తండ్రి ||కుమ్మరీ||

2. విలువలేని పాత్రన్ నేన్ కొనువారు లెరెవ్వరూ -
వెలలేని నీదు రక్తంబుతో వెలుగొందు పాత్రగజేని
ఆటంకములనుండి తప్పించి నన్ను - ఎల్లప్పుడు కావుమయ్యా
పగిలి యున్న పాత్రను నేను సరిచేసి వాడుమయ ||కుమ్మరీ||

3. లోకాశతో నింజి ఉప్పొంగుచు మార్గంబునే తప్పితిన్
మనుష్యేచ్ఛలన్నియున్ - స్థిరమనుచు నే మనశ్శాంతి కోల్పోతిని
పోగొట్టుకొన్న పాత్రయనుచు - పరుగెత్తి నను పట్టితీ
ప్రాణంబు నాలో ఉన్నప్పుడే - నీ పాదంబుల్ నే పట్టితిన్ ||కుమ్మరీ||

## Song : 42

పల్లవి|| ఓ యేసు నీ ప్రేమ ఎంతో మహనీయము
ఆకాశతార పర్వత సముద్రముల కన్న గొప్పది

1. ఆగమ్య ఆనందమే - హృదయము నిండెను
ప్రభుని కార్యములు గంభీరమైనవి ప్రతి
ఉదయ సాయంత్రములు స్తుతికి యోగ్యములు (2) || ఓ యేసు||

2. సంకట సమయములో - సాగలేకున్నాను - దయచూపు
నామీద అని నేను మొరపెట్టగా - వింటినంటివి
నా మొర్రకుముందె - తోడనుందునంటివీ (2) ||ఓ యేసు||

3. మరణాంధకారపు - లోయనే సంచరించన
నిరంతరమేసు - నాదు కాపరియై - కరములిచ్చి
నన్ను గాయుచు నడుపు - కరుణగల ప్రభువు (2) ||ఓ యేసు||

## Song : 43

పల్లవి|| మరణమున్ జయించి లేచెను - మన ప్రభువు నేడు - మహిమ దేహ
మొనరం దాల్చెను = ధర సమాధి బంధములను - ధన్యముగను త్రెంచి
లేచి - కొఱత లన్ని తీర్చి జీవ - వరము లియ్య వసుధపైని
||మరణమున్||

1. మరియయును సలోమి మొదలగు - మగువలు సబాతు - మరు దినోద
   యమునఁ బ్రియ మగు = గురుని దేహమునకుఁ బూయఁ - బరిమళంపుఁ
   దైలములను - సరగఁ దీసికొని సమాధి - కరుగుదెంచి కనులఁజూడ
   ||మరణమున్||
2. నేఁడు ప్రభుసమాధి ముఖముపై - నున్న రాయి - నెవఁడు దీయు
   కరుణను మనకై - చేడియ లిట్లనుచు వేగఁ - జేరి యా సమాధి మూఁత -
   వీడి యుంటఁ జూచి మిగుల - విస్మయమ్ము నంది రపుడు
   ||మరణమున్||
3. వారు తెల్ల నిలువుటంగిఁతో గూర్చున్న పడుచు - వానిఁ జూచి మిగుల
   భయముతోఁ = జేరరాక నిలిచియున్న వారి నతడుగాంచి యమ్మ -
   లార భయపడకు డటంచు - నూరడించె నుచితముగను
   ||మరణమున్||

**Song : 44**

1. క్రీస్తు నేడు లేచెను
   ఆ ఆ ఆ హల్లెలూయ
   మర్త్యదూత సంఘమా
   ఆ ఆ ఆ హల్లెలూయ
   భూమి నాకసంబులో
   ఆ ఆ ఆ హల్లెలూయ
   బాడుమిందు చేతను
   ఆ ఆ ఆ హల్లెలూయ.
2. మోక్ష మియ్య నాథుడు
   ఆ ఆ ఆ హల్లెలూయ
   యుద్ధమాడి గెల్చెను
   ఆ ఆ ఆ హల్లెలూయ
   సూర్యుఁడుద్భవింపగ
   ఆ ఆ ఆ హల్లెలూయ

చీకటుల్ గతించెను

ఆ ఆ ఆ హల్లెలూయ.

3. బండ, ముద్ర, కావలి

ఆ ఆ ఆ హల్లెలూయ

అన్ని వ్యర్థమైనవి

ఆ ఆ ఆ హల్లెలూయ

యేసు నరకంబును

ఆ ఆ ఆ హల్లెలూయ

గెల్చి ముక్తిఁ దెచ్చెను

ఆ ఆ ఆ హల్లెలూయ.

**Song : 45**

పల్లవి: గీతం గీతం జయ జయ గీతం చేయితట్టి పాడెదము

అ||ప|| యేసురాజులేచెన్ హల్లెలూయ జయమార్భటించెదము

1. చూడు సమాధిని మూసినరాయి దొరలింపబడెను - అందు
   వేసిన ముద్ర, కావలినిల్చెను నా-దైవ సుతునిముందు ||గీతం||
2. వలదు వలదు యేడువవలదు - వెళ్ళుడి గలిలయకు - తాను
   చెప్పిన విధమున తిరిగి లేచెను - పరుగిడి ప్రకటించుడి ||గీతం||
3. అన్న - కయపవారల సభయు అదురుచు పరుగిడిరి - ఇంక
   భూతగణముల ధ్వనిని వినుచు - వణకుచు భయపడిరి ||గీతం||

**Song : 46**

1. సిల్వచెంత నేసువా
   చేర్చి నన్ను నుంచు
   కల్వరిన్ స్రవించెడు
   కాల్వలో నన్నుంచు
   || సిల్వకే సిల్వకే

చెల్లునా విముక్తి
చెల్వ మెప్ప నద్దరిన్
జేర నాకు ముక్తి ||

2. కంపితాత్ము నంధునై
కానలేక యుండ
సొంపు మిరఁ బ్రోచితి
సూర్యతేజ స్కుండ

3. దేవ గొఱ్ఱె పిల్ల నీ
దీప్తి నాకుఁ జూపు
నీ వధా ప్రభావముల్
పావనుండ సేర్పు

## Song : 47

పల్లవి|| యేసు చావొందె సిలువపై నీ కొరకే నా కొరకే
ఎంతగొప్ప శ్రమనోర్చెను నీ కొరకే నా కొరకే

1. నదివలె యేసు రక్తము - సిలువలోనుండి ప్రవహించె
పాపము కడిగె మలినంబు తుడిచె - ఆ ప్రశస్త రక్తమే ||యేసు||
2. నేడే నీ పాపము లొప్పకో - నీ పాపడాగులు తుడుచుకో
నీ ఆత్మతనువులశుద్ధిపరచుకో - క్రీస్తుయేసురక్తములో ||యేసు||
3. పాపశిక్ష పొందతగియుంటిమి - మన శిక్ష ప్రభుపే సహించెను
నలుగగొట్టబడె పొడువబడె నీకై - అంగీకరించు యేసుని ||యేసు||

## Song : 48

పల్లవి|| సిల్వలో నాకై కార్చెను .. యేసు రక్తము
శిలనైన నన్ను మార్చెను .. యేసు రక్తము
యేసు రక్తము .. ప్రభుయేసు రక్తము
అమూల్యమైన రక్తము .. యేసు రక్తము ||సిల్వ||

1. సమకూర్చు నన్ను తండ్రితో .. యేసు రక్తము

సంధిచేసి చేర్చును .. యేసు రక్తము
యేసు రక్తము ..ప్రభుయేసు రక్తము
ఐక్యపరచును తండ్రితో .. యేసు రక్తము ||సిల్వ||

2. సమాధానపరచును .. యేసు రక్తము
సమస్యలన్ని తీర్చును .. యేసు రక్తము
యేసు రక్తము .. ప్రభు యేసు రక్తము
సంపూర్ణశాంతి నిచ్చును .. యేసు రక్తము ||సిల్వ||

3. నీతిమంతులుగా చేయును .. యేసు రక్తము
దుర్నీతి నంత బాపును .. యేసు రక్తము
యేసు రక్తము .. ప్రభు యేసు రక్తము
నిబంధన నిలుపును రక్తము .. యేసు రక్తము ||సిల్వ||

**<u>Song : 49</u>**

పల్లవి|| అపరాధిని యేసయ్య - కృపజూపి బ్రోవుమయ్య
నెపమెంచకయె నీ కృపలో - నపరాధములను క్షమించు (అప)

1. సిలువకు నినుసే గొట్టితిని - తులువలతో జేరితిని
కలుషంబులను మోపితిని - దోషుండసేను ప్రభువా (అప)

2. ప్రక్కలో బల్లెపుపోటు - గ్రక్కునపొడిచితి సేనే
మిక్కిలి బాధించితిని - మక్కువ జూపితివయ్యో (అప)

3. ముళ్లతో కిరీటంబు - నల్లి నీ శిరమున నిడితి
నావల్ల నేరమాయె - చల్లని దయగల తండ్రీ (అప)

**<u>Song : 50</u>**

పల్లవి|| రాజులకు రాజైన యీ - మన విభుని - పూజసేయుటకు రండి = యీ
జయశాలి కన్న - మన కింక - రాజెవ్వరును లేరని ||రాజులకు||

1. కరుణ గల సోదరుండై - యీయన - ధరణి కేతెంచె నయ్యా = తిరముగా
నమ్ముకొనిన - మన కొసఁగుఁ - బరలోక రాజ్యమ్ము్మను ||రాజులకు||

2. నక్కలకు బొరియ లుండె - నాకాశ - పక్షులకు గూళ్లుండెను =

ఒక్కింత స్థలమైనను - మన విభుని - కెక్కడ లేకుండెను ||రాజులకు||

3. అపహాసములు సేయుచు - నాయన - యాననము పై నుమియుచుఁ =
గృప మాలిన సైనికు - లందరును - నెపము లెంచుచుఁ గొట్టిరి||రాజులకు||

**Song : 51**

పల్లవి|| ఆహా మహాత్మ హా శరణ్యా - హా విమోచకా = ద్రోహ రహిత చంపె
నిను నా - దోషమేగదా ||యాహా||

1. "వీరలను క్షమించు తండ్రి - నేర రేమియున్" = కోరి తిటులు
నిన్నుఁ జంపు - క్రూరజనులకై ||యాహా||

2. "నీవు నాతోఁ బరదైసున - నేఁడె యుందువు" = పావనుండ యిట్లుఁ
బలికి - పాపిఁ గాచితి ||వాహా||

3. "అమ్మా! నీ సుతుఁడ"టంచు మరి - యమ్మతోఁ బలికి = క్రమ్మర "నీ
జనని" యంచుఁ -గర్త నుడివితి ||వాహా||

4. "నా దేవ దేవ యేమి విడ - నాడితి" వనుచు = శ్రీదేవ సుత పలికితివి
శ్రమ - చెప్పశక్యమా ||యాహా||

5. "దప్పికొనుచున్నా న"టంచుఁ - జెప్పితివి గద = యిప్పగిదిని బాధ
నొంద - నేమి నీకు హా! ||యాహా||

6. శ్రమ ప్రమాదములను గొప్ప - శబ్ద మెత్తి హా = "సమాప్తమైన"
దంచుఁ దెలిపి - సమసితివి గదా ||యాహా||

7. "అప్పగింతుఁ దండ్రి నీకు - నాత్మ"నంచును = గొప్ప యార్భాటంబు
చేసి - కూలిపోతివా ||యాహా||

**Song : 52**

పల్లవి|| ఓ యేసు నీ దివ్య ప్రేమ వివరింప నాకు తరమా
విలువైన నీదు నామము పాడాలి హల్లెలూయ ||2||

1. సిలువే శరణం ప్రతి జీవికి
విలువలేని మనుజాళికి ||2||
కలుషము బాపిన యేసయ్యకి

అలుపెరుగక ప్రార్థన చేయుదము ||ఓ యేసు||

2. తరతరములలో నీ నామము
వరముల నొసగిన పై నామము ||2||
అరయగ అరుదెంచావయ్యా
మొరలిడుదును మదిలో నేనయ్యా ||ఓ యేసు||

**Song : 53**

పల్లవి|| నీ రక్తమే - నీ రక్తమే నన్ శుద్ధీకరించున్ - నీ రక్తమే నా బలము

1. నీ రక్తధారలే యిల - పాపికశ్రయంబిచ్చును
పరిశుద్ధ తండ్రి పాపిని - కడిగి పవిత్ర పరచుము ||నీ||
2. నశించువారికి నీ సిలువ - వెర్రితనముగా నున్నది
రక్షింపబడుచున్న పాపికి - దేవుని శక్తియైయున్నది ||నీ||
3. నీ సిల్వలో కార్చినట్టి - విలువైన రక్తముచే
పాపవిముక్తిఁ జేసితివి - పరిశుద్ధ దేవ తనయుడ ||నీ||

**Song : 54**

1. మహాత్ముఁడైన నా ప్రభు
విచిత్ర సిల్వఁ జూడ నా
యాస్తిన్ నష్టంబుగా నెంచి
గర్వం బణంగఁ ద్రొక్కుదున్
2. నీ సిల్వ గాక యో దేవా
దేనిన్ బ్రేమింప నీయకు
నన్నాహరించు సర్వమున్
నీ సిల్వకై త్యజింతుము
3. శిరంబు పాద హస్తముల్
సూచించు దుఃఖ ప్రేమలు
మరెన్నడైన గూడెనా
విషాదప్రేమ లీ గతిన్?

**Song : 55**

పల్లవి|| ఎంతజాలి యేసువా యింతయని యాహించలేను (ఎంత)

1. రక్షకుండా నాకు బదులు - శిక్ష ననుభవించినావా
   సిలువయందు సొమ్మసిల్లి - చావొందితివి నాకై (ఎంత)
2. ఏమి నీ కర్పింపగలను - ఏమి లేని వాడనయ్య
   రక్షణంపు పాత్రనెత్తి - స్తోత్రమంచు పాడెదా (ఎంత)
3. నీదు నామమునకు యిలలో - భయపడెడి వారికొరకై
   నాధుడా నీవిచ్చు మేలు - ఎంతగొప్ప దేసువా (ఎంత)

**Song : 56**

పల్లవి|| అర్పంతు స్తుతుల్ నీ సిలువలోన జూపిన నీ ప్రేమకై
మరణమొంది సమాధి నుండి మరల లేచితివి

1. తలను ముండ్ల కిరీటము బొంది కాళ్ల చేతులు గ్రుచ్చబడి
   బలియైతివి గొఱ్ఱెపిల్ల వలె నా కొరకే ఓ ప్రభువా ||అర్పంతు||
2. నీ చింతవలన నాకు శాంతికల్గె నీ సిలువ వలన కిరీటం
   నీ మరణమే నా జీవమాయె నీ ప్రేమ గొప్పదెంతో ||అర్పంతు||
3. నేను జూచెడి మహిమ స్వర్గము నావలన కలుగదు
   ఆనంద భాష్పములతోనే స్తుతింతు - ఈ ధనము నా కొరకే ||అర్పంతు||

**Song : 57**

పల్లవి|| హల్లెలుయ పాట - యేసయ్య పాట
పాడాలి ప్రతిచోట - పాడాలి ప్రతినోట (2)
హల్లెలుయ - హల్లెలుయ - హల్లెలుయ

1. కష్టాలుయే కలిగినా - కన్నీరుయే మిగిలినా
   స్తుతిపాటనే పాడనా - ప్రభు యేసునే వేడనా (హల్లె)
2. బందాలు బిగించినా - చెరసాలో వేసినా
   స్తుతిపాటనే పాడనా - ప్రభు యేసునే వేడనా (హల్లె)
3. సింహాలను వుంచినా - గుహలోన బంధించినా

స్తుతిపాటనే పాడనా - ప్రభు యేసునే వేడనా (హల్లె)

**Song :58**

పల్లవి|| స్తోత్రం చెల్లింతుము - స్తుతి స్తోత్రం చెల్లింతుము

యేసునాధుని మేలులుతలంచి - స్తోత్రం చెల్లింతుము

1. దివారాత్రములు కంటిపాపవలె కాచి (2)

దయగల హస్తముతో - బ్రోచి నడిపించితివి (2) (స్తోత్రం)

2. గాడాంధకారములో కన్నీటి లొయలలో (2)

కృశించి పోనియ్యక - కృపలతో బలపరచితివి (2) (స్తోత్రం)

3. సజీవయాగముగా మా శరీరము సమర్పించి (2)

సంపూర్ణ సిద్ధినొంద - శుద్ధిత్మను నొసగితివి (2) (స్తోత్రం)

**Song : 59**

పల్లవి॥ పరిశుద్ధ - పరిశుద్ధ పరిశుద్ధ ప్రభువా

వరదూత లైన నిన్ వర్ణింపఁ గలరా ..పరి..

1. పరిశుద్ధ జనకుడ - పరమాత్మ రూపుడ

నిరుపమ బలబుద్ధి – నీతి ప్రభావా ..పరి..

2. పరిశుద్ధ తనయుడ - నరరూపధారుడ

నరులను రాక్షించు – కరుణా సముద్రా ..పరి..

3. పరిశుద్ధ మగు నాత్మ – వరము లిడు నాత్మ

పరమానంద ప్రేమ – భక్తుల కిడుమా ..పరి..

4. జనక కుమారాత్మ లను నేక దేవా

ఘనమహిమ చెల్లును దనర నిత్యముగాఁ ..పరి..

**Song : 60**

పల్లవి|| యేసుతో ఠీవిగాను పోదమా! అడ్డుగా వచ్చువైరి గెల్వను -

యుద్ధనాదంబుతో పోదమా.

1. ఓ యువతి యువకులార చేరుడి - శ్రీయేసురాజు వార్త చాటుడి (2)

లోకమంత యేకమై యేసునాధు గొల్వను (2)
సధానంభెవరు నీవునేనెగా (యేసుతో)

2. రారాజు సైన్యమందు చేరను - ఆ రాజు దీవ్య సేవ చేయను (2)
యేసురాజు ముందుగా ధ్వాజము బట్టినడువగా (2)
యేసుతో ఠీవిగాను పెడలను (యేసుతో)

3. విశ్వాస కవచమును ధరంచుచు - ఆ రాజునాజ్ఞమదిని నిల్పుచు (2)
అనుదినంబు శక్తిని బొందుచున్న వారమై (2)
యేసుతో ఠీవిగాను పెడలను (యేసుతో)

**Song : 61**

నాపేరే తెలియని ప్రజలు ఎందరో ఉన్నారు
నాప్రేమను వారికి ప్రకటింప కొందరే ఉన్నారు ..2..
పల్లవి.. ఎవరైనా మీలో ఎవరైనా (ఒకరైనా)
వెళతారా నా ప్రేమను చెబుతారా ..2..

1. రక్షణ పొందని ప్రజలు..లక్షల కొలది ఉన్నారు
మారుమూల గ్రామాల్లో..ఊరిలోపలి వీధుల్లో ..2.. ||ఎవరైనా||
2. నేను నమ్మిన వారిలో..కొందరు మోసం చేశారు
వెళతామని చెప్పి..వెనుకకు తిరిగారు ..2.. ||ఎవరైవా||
3. వెళ్ళగలిగితే మీరు..తప్పక వెళ్ళండి
వెళ్ళలేకపోతే..వెళ్ళేవారిని పంపండి ..2.. ||ఎవరైవా||

**Song : 62**

1. ఇన్నాళ్ళు మాకు సాయమై యీ ముందుకును మా
యున్నత గృహ మండపై యెప్పెడు దైవమా
2. ఏలాటి ఈతిబాధయు నీవచ్చు యేటిలో
కలుగకుండ బ్రోవవే ఘనంపు ప్రేమతో
3. నీ సింహాసన నీడలో నిలుచు భక్తులు
భయంబు చింత బాధలన్ జయించి మన్దురు

**Song : 63**

పల్లవి:    ఎందుకో నన్నింతగ నీవు ప్రేమించితివో దేవా

అందుకో నా దీనస్తుతిపాత్ర హల్లెలూయ యేసయ్యా

1. నా పాపము బాప నరరూపివైనావు

నా శాపము మాప నలిగి వ్రేలాడితివి

నాకు చాలిన దేవుడవు నీవే నా స్థానములో నీవే ..హల్లె..

2. నీ రూపము నాలో నిర్మించి యున్నావు

నీ పోలికలోనే నివసించు చున్నావు

నీవు నన్ను ఎన్నుకొంటివి నీ కొరకై నీ కృపలో ..హల్లె..

3. నా శ్రమలు సహించి నా ఆశ్రయమైనావు

నా వ్యధలు భరించి నన్నాదు కున్నావు

నన్ను నీలో చూచుకున్నావు నను దాచియున్నావు ..హల్లె..

**Song : 64**

**1**. హల్లెలూయ యేసు ప్రభున్ ఎల్లరు స్తుతియించుడి

వల్లభుని చర్యలను తిలకించి స్తుతియించుడి

బలమైన పనిచేయు బలవంతుని స్తుతియించుడి

ఎల్లరిని స్వీకరించు యేసుని స్తుతియించుడి

పల్లవి ... రాజుల రాజైన యేసురాజు భూజనులనేలున్

హల్లెలూయా, హల్లెలూయా దేవుని స్తుతియించుడి

2. తంబురతోను వీణతోను ప్రభువుని స్తుతియించుడి

పాపమును రక్తముతో తుడిచెను స్తుతియించుడి

బూరతోను తాళముతో మ్రోగెంచి స్తుతియించుడి

నిరంతరము మారని యేసుని స్తుతియించుడి ..రా..

3. సూర్యచంద్రులార ఇల దేవుని స్తుతియించుడి

హృదయమును వెలిగించిన యేసుని స్తుతియించుడి

అగ్నివడగండ్లార మీరు కర్తను స్తుతియించుడి

హృదయమును ఛేదించిన నాధుని స్తుతియించుడి ..రా..

**Song : 65**

పల్లవి : రండి యెహోవాను గూర్చి ఉత్సాహగానము చేసెదము

ఆయనే మన పోషకుడు నమ్మదగిన దేవుడని ..2..

ఆహా-హల్లెలూయ - ఆహా-హల్లెలూయ ..2.. ||రండి||

1. కష్టనష్టము లెన్నున్నా - పొంగు సాగరాలెదురైనా ..2..

ఆయనే మన ఆశ్రయం - ఇరుకులో ఇబ్బందులలో ..2.. ||రండి||

2. త్రోవ తప్పిన వారలను - చేరదీసే నాధుడని ..2..

నీతి సూర్యుడాయెన్నేనని - నిత్యము స్తుతిచేయుదము ..2.. ||రండి||

3. విరిగి నలిగిన హృదయముతో - దేవ దేవుని సన్నిధిలో ..2..

అనిశము ప్రార్థించినా - కలుగు ఈవులు మనకెన్నో ..2.. ||రండి||

**Song : 66**

పల్లవి: సర్వఘునతలు నీకె ప్రభూ - సర్వ మహిమలు నీకె ప్రభూ

సర్వకాలము నన్నుతించెదను - సర్వస్తుతులు నీకే ప్రభూ ..సర్వ..

1. దారి తప్పిన నాకు నీవు - మహిమ దారి చూపినావు

ఆ దారినే నేను నడువ - ఆత్మసాయం నీవె ప్రభూ నీవె ప్రభూ ..సర్వ..

2. ధనమునైనా ధాన్యమైనా - సుఖమునైనా సౌఖ్యమైనా

సకలము సమృద్ధియైన - సర్వాధికారివి నీవె ప్రభూ నీవె ప్రభూ ..సర్వ..

3. కలిమిలోన లేమిలోన - కలతలోన కలవరమున

కాలమే యెదురు తిరిగినా - కాపరి నాకు నీవె ప్రభూ నీవె ప్రభూ ..సర్వ..

**Song : 67**

పల్లవి : యెహోవా నా బలమా యధార్థమైనది నీ మార్గం –

పరిపూర్ణమైనది నీ మార్గం ..యెహోవా..

1. నా శత్రువులు నను చుట్టినను - నరకపు పాశములరికట్టినను

వరదవలె భక్తిహీనులు పొర్లిన - వదలక నను ఎడబాయని దేవా ..యెహోవా..

2. మరణపు టురువులు మరవక మొరలిడ - ఉన్నతదుర్గమై

రక్షణ శృంగమై తన ఆలయములో నా మొరవినెను –

అదరెను ధరణి భయకంపముచే ..యెహోవా..

3. నా దీపమును వెలిగించువాడు - నా చీకటిని వెలుగుగ
జెయున్ జలరాసులనుండి బలమైన చేతితో - వెలుపల
జేర్చిన బలమైన దేవుడు ..యెహోవా..

**Song : 68**

పల్లవి : వెళ్ళెదం శ్రేష్ఠదేశం నిజము
వుండెదం ప్రభుతోనే నిత్యము పరలోకదేశము వుత్తమం
ఆ మనదేశం అతి వుత్తమం

1. తండ్రి కోరికయే - మనకొక రాజ్యమివ్వ
లోకసృష్టి క్రితము - యేర్పాటైన పట్టణం ..వెళ్ళె..

2. అద్భుత నగరమది - ప్రభు నిర్మించినది
దృఢమైన పునాది - స్థిరపరచబడినది ..వెళ్ళె..

3. పవిత్ర నగరమది - నీతికి స్థానమది
పరమ స్వభావముతో - నిర్మింపబడినది ..వెళ్ళె..

**Song : 69**

పల్లవి : ప్రకాశమైన ఆశ్చర్యదేశము
ప్రియుని దేశము - నా ప్రియదేశము

1. పాపరహిత దేశము ఏ శాపము కనబడదు
నిత్యానందము ఆగని గీతము
ఆకాశమందు హోసన్న హల్లెలూయ ..ప్రకాశ..

2. సూర్యచంద్రులు లేరు కాని చీకటి కనబడదు
దైవ కుమారుడు తేజోమయుడు
నిత్యము వెలుగిచ్చును పగలెప్పుడు ..ప్రకాశ..

3. పలువిధ బోధలతోనుండు గుంపుల పేరుండదు
యేక కుటుంబము ఒక నాయకుడే
ప్రేమామయ దేశము ప్రియులు వెళ్ళు ..ప్రకాశ..

**Song : 70**

పల్లవి : ప్రియయేసు నిర్మించితివి - ప్రియమార నా హృదయం

ముదమార వసించునా - హృదయాంతరంగమున

1. నీ రక్తప్రభావమున - నారోత హృదయంబును

పవిత్రపరచుము తండ్రి - ప్రతిపాపమును కడిగి ..ప్రియ..

2. అజాగరూకుడనైతి - నిజాశ్రయమువిడిచి

కరుణారసముతో నాకై - కనిపెట్టితివి తండ్రి ..ప్రియ..

3. వికసించె విశ్వాసంబు - వాక్యంబును చదువగనె

చేరితి నీదుదారి - కోరి నడిపించుము ..ప్రియ..

**Song : 71**

పల్లవి : సాగిలపడి మొక్కెదము - సత్యముతో - ఆత్మతో

మన ప్రభు యేసుని - ఆ.ఆ.ఆ ..సాగి..

1. మోషికంటే శ్రేష్ఠుడు - అన్ని - మోసములనుండి - విడిపించున్

వేషధారులను ద్వేషించున్ - ఆశతో - మ్రొక్కెదము ..సాగి..

2. అహరోనుకంటె శ్రేష్ఠుడు - మన - ఆరాధనకు పాత్రుండు

ఆయనేప్రధానయాజకుడు - అందరము - మ్రొక్కెదము ..సాగి..

3. ఆలయముకన్న - శ్రేష్ఠుడు - నిజ - ఆలయముగ తానేయుండెన్

ఆలయముమీరేయనెను - ఎల్లకాలము మ్రొక్కెదము ..సాగి..

**Song : 72**

పల్లవి: నిత్యుడైన దేవుని తోడు నీడ

నీపై ఉండును ...నిత్యము నిల్చును... (5 సార్లు)

1. ఎర్ర సముద్రముని...ఎడారి చేయువాడు

మారా జలములను...మాధుర్యముగ జేయును ..నిత్యు..

2. ఫరో సైన్యములు...పరుషాలు పల్కినను

ప్రవాహ జలములలో...పడి చావచేసెను ..నిత్యు..

3. బలవంతుడైన దేవుడు...ఎల్ల కాలము బలమిచ్చును

మార్గాన నడిపించును...మన్నాతో పోషించును ..నిత్యు..

**Song : 73**

పల్లవి :  జీవితమంత నీ ప్రేమగానం ప్రణుతింతుము యేసుదేవా

ప్రచురింతు మేము - నీ కీర్తిన్ - ఆనంద గానంబుతో ..జీవిత..

1. సర్వసమయములలో నీ స్తుతిగానం - ఎల్ల వేళలయందు
నీ నామధ్యానం - మాకదియే మేలు - ఈ జీవితమున -
స్తుతియింతు నా రక్షకా ..జీవిత..

2. సృష్టినంతటిని నీ మాటచేత - సృజియించితివిగా
మా దేవ దేవా - నీ ఘనమగు మహిమన్ - వర్ణింపతరమా -
స్తుతియింతు నా రక్షకా ..జీవిత..

3. కలుషాత్ములమైన మా కొరకు నీ - విలువైన ప్రాణంబు
నర్పించితివిగా - కల్వరిగిరిపై చూపిన ప్రేమన్ -
స్తుతియింతు నా రక్షకా ..జీవిత..

**Song : 74**

సంతోషముతో నిచ్చెడు వారిని - సెంతో దేవుఁడు ప్రేమించున్ =

వింతగ వలసిన - దంతయు నొసఁగును - వినయ మనసుగల - విశ్వాసుల

కును ..సంతోషముతో..

1. అత్యాసక్తితో నధికప్రేమతో - నంధకార జను లందఱకు = సత్యసువా
ర్తను - జాటించుటకై - సతతము దిరిగెడు సద్భక్తులకు ..సంతోషముతో..

2. ఇయ్యండీ మి కీయం బడు నని - యియ్యంగల ప్రభు యే సనెను =
ఇయ్యది మరువక - మదిని నంచుకొని - యియ్యవలెను మన - యీవుల నిఁ
ఁను ..సంతోషముతో..

3. భక్తిగలిగి ప్రభు పని కిచ్చుట బహు - యుక్త మటంచు ను - దారిత
తో = శక్తికొలఁది మన భుక్తి నుండి యా - సక్తితో నిరతము – నియ్య
వలెను ..సంతోషముతో..

**Song : 75**

పల్లవి :  యెహోవ నా కాపరి - నాకు లేమి కలుగదు

పశ్చికగల చోట్లను ఆయన నన్ను పరుండ జేయుచున్నాడు

1. శాంతి కరమైన జలముల యెద్ద - నన్ను నడిపించుచున్నాడు

నాప్రాణము నకు ఆయన సేద దీర్చు చున్నాడు ..2..

తన నామమును బట్టి - నీతి మార్గములలో నన్ను నడిపించుచున్నాడు

2. గాడాంధ కారపు లోయలో - నేను సంచరించినను

ఏ అపాయము నకు భయపడను నీవు నాకు తోడై యుందువు

నీ దుడ్డు కర్రయు - నీ దండమును నన్ను ఆదరించును

3. నా శత్రువుల యెదుట నీవు నాకు భోజనము సిద్దపర్చుదువు

నూనెతో నాతల అంటియున్నావు - నా గిన్నె నిండి పోర్లుచున్నది

నేను బ్రతుకు దినములన్నియు కృపాక్షేమములే నా వెంటవచ్చున్

చిరకాలము యేహోవా మందిరములో నేను నివాసము చేసెదను

**<u>Song : 76</u>**

పల్లవి : దేవ సంస్తుతి చేయవే మనసా - శ్రీ - మంతుడగు యెహోవా సంస్తుతి

చేయవే మనసా = దేవ సంస్తుతి చేయుమా నా - జీవమా యెహోవా

దేవుని - పావన నామము నుతించుమా - నా యంతరంగము - లో వసించు

నో సమస్తమా ..దేవ..

1. జీవమా, యెహోవా నీకుఁ - జేసిన మేళ్లన్ మరువకు = నీవు చేసిన

పాతకంబులను - మన్నించి జబ్బు - లేవియున్ లేకుండఁ జేయును - ఆ

కారణముచే ..దేవ..

2. చావు గోతినుండి నిన్ను - లేవనెత్తి దయను గృపను - జీవ కిరీటముగ

వేయును - నీ శిరసుమీద జీవ కిరీటముగ వేయును - ఆ కారణముచే ..దేవ..

3. యౌవనంబు పక్షిరాజు - యౌవనంబు వలెనె క్రొత్త = యౌవనంబై

వెలయునట్లుగా - మే లిచ్చి నీదు - భావమును సంతుష్టిపరచునుగా - ఆ

కారణముచే ..దేవ..

**<u>Song : 77</u>**

పల్లవి : లెక్కించలేని స్తోత్రముల్ దేవా ఎల్లప్పుడు నే పాడెదన్

ఇంతవరకు నా బ్రతుకులో నీవు చేసిన మేళ్ళకై

1. ఆకాశ మహాకాశముల్ దాని క్రిందున్న ఆకాశము

భూమిలో కనబడునవన్నీ దేవ నిన్నే కీర్తించున్ ..లెక్కించ..

2. అడవిలో నివసించునవన్నీ సుడిగాలియు మంచును
భూమిపై నున్న వన్నీ దేవ నెన్నే పొగడును ..లెక్కించ..

3. నీటిలో నివసించు ప్రాణుల్ యి భువిలోని జీవరాసులు
ఆకాశమున ఎగురునవన్నీ ప్రభువా నిన్నే కీర్తించున్ ..లెక్కించ..

**Song : 78**

1. ఆశీర్వాదంబుల్ ల్మామీద వర్షింపజేయు మీశ
యాశతో నమ్మియున్నాము నీసత్య వాగ్దత్తము
||ఇమ్మహిమీద క్రుమ్మరించుము దేవ
క్రమ్మర ప్రేమవర్షంబున్ గ్రుమ్మరించుము దేవా||

2. ఓ దేవ పంపింప వయ్యా నీ దీవెన ధారలన్
మా దాహ మెల్లను బాపు మాధుర్యమౌ వర్షమున్

3. మామీద కురియించు మీశ ప్రేమ ప్రవాహంబులన్
సమస్త దేశంబుమీద క్షామంబు పోనట్లుగన్

**Song : 79**

పల్లవి : భీకరుండౌ మా యెహోవా - పీఠ మెదుటం గూడరే - యేకమై
సాష్టాంగపడి సర్వేశ్వరుని గొనియాడరే ..భీకరుండౌ..

1. మట్టితోనే మమ్ము నెల్ల - మానవులుగ సృజించెను = ఇట్టి శక్తుండౌ ప్రభు
న్మే - మెచ్చుగా మది నెంతుము ..భీకరుండౌ..

2. ఏరితోడు లేక మము స - ర్వేశ్వరుఁడు సృజించెను = ధారుణిం దా
నొక్కఁడే మా - దైవమని పూజింతుము ..భీకరుండౌ..

3. పుట్టిగిట్టంజేయఁ దానై - నట్టి దేవుని శక్తిని = బట్టుగా లోకస్థులారా -
ప్రస్తుతింపరే భక్తిని ..భీకరుండౌ..

**Song : 80**

1. చాటించుఁడి మనుష్యజాతి కేసు నామము

చాటించుఁడి యవశ్య మేసు ప్రేమసారము
జానాదులు విశేష రక్షణసునాదము విను పర్యంతము
||చాటుదము - చాటుదము
చాటుదము - చాటుదము
చాటుదము - చాటుదము
శ్రీయేసు నామము||

2. కన్నీళ్లతో విత్తెడువారు లానందంబుతో
నెన్నఁడు గోయుదు రనెడి వాగ్దత్తంబుతో
మన్నన గోరు భక్తులార నిండు మైత్రితో
మానవ ప్రేమతో
||చాటుదము - చాటుదము
చాటుదము - చాటుదము
చాటుదము – చాటుదము
చక్కని మార్గము||

3. సమిపమందు నుండు నేమో చావుకాలము
సదా నశించిపోవువారి కీసుభాగ్యము
విధంబుఁ జూపఁగోరి యాశతోడ నిత్యము
విన్పించుచుందము
||చాటుదము - చాటుదము
చాటుదము - చాటుదము
చాటుదము – చాటుదము
సత్య సువార్తను||

**Song : 81**

1. ఓ ప్రార్థనా సుప్రార్థనా
నీ ప్రాభవంబున్ మరతునా?
నా ప్రభువున్ ముఖాముఖిన్
నేఁ బ్రణుతింతు నీ ప్రభన్

నా ప్రాణమౌ సుప్రార్థనా

నీ ప్రేరణంబుచేఁ గదా

నీ ప్రేమధారఁ గ్రోలుదు

నో ప్రార్థనా సుప్రార్థనా

2. పిశాచి నన్ను యుక్తితో

వశంబు చేయఁజూచుచో

నీ శాంతమైన దీప్తియే

నా శంక లెల్ల మాన్పున్

నీ శక్తి నేను మరుతునా

నా శైలమైన ప్రార్థనా

నా శోక మెల్లఁ దీర్చెడు

విశేషమైన ప్రార్థనా

3. నీ దివ్యమైన రెక్కలే

నా దుఃఖభార మెల్లను

నా దేవుఁడేసు చెంతకు

మోదంబుఁ గొంచుఁబోవును

సదా శుభంబు లొందను

విధంబుఁ జూప నీవెగా

నా ధైర్య మిచ్చు ప్రార్థనా

సుధా సుధార ప్రార్థనా

**Song : 82**

పల్లవి : నా వన్ని యంగీకరించుమీ - దేవా - నన్నెప్పుడు

నీవు కరుణించుమీ - నా వన్ని కృపచేత

నీ వలన నొందిన - భావంబునను నేను

బహు ధైర్యమొందెద ..నా వన్ని..

1. నీ సేవ జరిగెడు - నీ యాలయమునకు

నాసచె నడిపించు - మరల నా పాదములు ..నా వన్ని..

2. నా వెండి కనకంబు - నా తండ్రి గైకొనుమి
యావంత యైనను - నాశింప మదిలోన ..నా వన్ని..

**Song : 83**

రండి యుత్సహించి పాడుదము - రక్షణ దుర్గము మన ప్రభువే
1. రండి కృతజ్ఞత స్తోత్రముతో - రారాజు సన్నిధి కేగుదము = సత్ప్రభు
నామము కీర్తనలన్ - సంతోషగానము చేయుదము ..రండి..
2. మన ప్రభువే మహా దేవుండు - ఘన మాహాత్మ్యముగల రాజు = భూమ్య
గాధపులోయలును - భూధర శిఖరము లాయనవే ..రండి..
3. సముద్రము సృష్టించె నాయనదే - సత్యుని హస్తమే భువిఃజేసెన్ =
ఆయన దైవము పాలితుల - మాయన మేపెడి గొఱ్ఱెలము ..రండి..

**Song : 84**

పల్లవి : రాకడ సమయములో కడబూర శబ్ధంలో
యేసును చేరుకొనే విశ్వాసం నీకుందా
రావయ్య యేసయ్య వేగమే రావయ్య
రావయ్య యేసయ్య వేగమే రావయ్య
1. యేసయ్య రాకడ సమయములో యెదురేగే రక్షణ
నీకుందా లోకాశలపై విజయం నీకుందా ..రాకడ..
2. ఇంపైన ధూపవేదికగా యేకాంత ప్రార్థన నీకుందా
యేసు నాశించే దీన మనస్సుందా ..రాకడ..
3. దినమంతా దేవుని సన్నిధిలో వాక్యం కొరకై ఆకలి
నీకుందా యేసు నాధునితో సహవాసం నీకుందా ..రాకడ..

**Song : 85**

పల్లవి : ఊహల కందని లోకములో ఉన్నతసింహాసనమందు
ఉంటివిగా నిరంతరము ఉన్నతుడా సర్వోన్నతుడా ..2..
1. సెరూబులు దూతాళి పరిశుద్ధుడు పరిశుద్ధుడని

స్వరమెత్తి పరమందు పాటలు పాడెడి పావనుడా

హల్లెలూయ,హల్లెలూయ,హల్లెలూయ,... ..ఊహ..

2. నీ శిరము ధవళముగా పాదములు ప్రకాశముగా

నేత్రములు జ్వాలలుగా కంఠధ్వని జలపాతముగా

హల్లెలూయ,హల్లెలూయ,హల్లెలూయ,... ..ఊహ..

3. అల్ఫాయును ఓ మేఘయును అన్ని కాలంబులనుండువాడా

సర్వాధికారుండా సర్వేశ సజీవుండా

హల్లెలూయ,హల్లెలూయ,హల్లెలూయ,.... ..ఊహ..

**Song : 86**

సీయోను పాటలు - సంతోషముగ - పాడుచు సియోనువెళ్లుదుము

1. లోకాన శాశ్వతానంద మేమియు - లేదని చెప్పెను ప్రియుడేసు

పొందవలె నీలొకమునందు - కొంతకాలమెన్నో శ్రమలు (సీయోను)

2. ఐగుప్తును విడచినట్టి మీరు - అరణ్యవాసులే యి ధరలో

నిత్యనివాసము లేదీలలోన - నేత్రాలు కానానుప్తి నిల్పుడి (సీయోను)

3. మారాను పోలిన చేదైన స్థలముల - ద్వారా పోవలసి యున్ననేమి

నీ రక్షకుండగు యేసే నడుపును - మారని తనదు మాట నమ్ము

**Song : 87**

పల్లవి : సార్వజగతికి సంరక్షకుడు - స్వామి యెహోవయే గాద = ధారుణీ

స్థలిని ధనధాన్యములనుఁ - దొలి దానము - తనకీయగరాదా ..సార్వ..

1. ఆదామును ప్రభు ప్రధమ ఫలంబుగ - ఆదర్శముగాఁ మనకిడెగా =

ఆది సంభవుని కతి మెదంబున సేద్య ఫలంబులు - తేవలదా ..సార్వ..

2. కానుకలీయరె మానితులారా - కన్యకుమారుని భజియింపన్ = మానవ

పునరుత్థాన మహిమలో - మన ప్రధమ ఫలంబతడార ..సార్వ..

3. ఉభయజగాల సర్వోన్నతుడాయనే - శుభకరు డను నొప్పును గాదె =

ప్రభుని పేర మి పరమెత్తమమౌ ప్రధమ ఫలాదులు యిటతేరె ..సార్వ..

**Song : 88**

1. కర్తా మమ్ము‌ను దీవించి
క్షేమమిచ్చి పంపుము
జీవాహార వార్త నిచ్చి
మమ్ము‌ను పోషించుము

2. ఇహ నిన్ను వేడుకొని
బహుగా స్తుతింతుము
పరమందు చేరి యింక
స్తోత్రము చెల్లింతుము

**Song : 89**

పల్లవి : సాగిపోదును - ఆగిపోను నేను
విశ్వాసములో నేడు - ప్రార్థనలో నేడు
హల్లేలూయ - హల్లేలూయ (2) ..సాగిపోదు..

1. ఎండిన ఎడారి లోయలలో - నేను నడిచినను
కొండ గుహలలో బీడులలో - నేను తిరిగినను
నా సహాయకుడు - నాకాపరి యేసే ..హల్లే..

2. పగలెండ దెబ్బకైనను - రాత్రివేళ భయము కైనన్
పగవాని బాణములకైన - నేను భయపడను
నాకు ఆధారం - నా ప్రాణము యేసే ..హల్లే..

3. పదివేల మంది పైబడిన - పదిలముగా నేనుండెదను
ప్రభు యేసు సన్నిధానము నాకు ఆధారం
నాదు కేడము - నా కోటయు యేసు ..హల్లే..

**Song : 90**

చింత లేదిఁక యేసు పుట్టెను - వింతగను బేత్లెహేమందునఁ = చెంత
జేరను రండి సర్వజనాంగమా - సంతస మొందుమా ..చింత ..

1. దూత తెల్పెను గొల్లలకు శుభ - వార్త నా డివసంబు వింతగా = ఖ్యాతి
మిరఁగ వారు యేసును గాంచిరి - స్తుతు లొనరించిరి ..చింత..

2. చుక్కఁ గనుగొని జ్ఞాను లెంతో - మక్కువతో నా ప్రభుని గను
గొన = చక్కఁగా బెత్లెముపురమున జొచ్చిరి - కానుక లిచ్చిరి ..చింత..

3. కన్యగర్భమునందుఁ బుట్టెను - కరుణగల రక్షకుఁడు క్రీస్తుఁడు =

ధన్యు లగుటకు రండి వేగమె దీనులై - సర్వమాన్యులై ..చింత..

**Song :91**

శ్రీ యేసుండు జన్మించె రేయిలో - నేఁడు - పాయక బెత్లెహేము
యూరిలో ..శ్రీ యేసుండు..

1. కన్నియ మరియమ్మ గర్భమందున - ని - మ్మాను యేలనెడి నామ
   మందున ..శ్రీ యేసుండు..
2. సత్ర మందునఁ బశువుల సాలయందున - దేవ - పుత్రుండు మనుతాం
   డాయె నందున ..శ్రీ యేసుండు..
3. అక్షయుండగు యేసు వచ్చెను - మనకు - రక్షణంబు సిద్ధపర్చెను ..శ్రీ యేసుండు..

**Song : 92**

ఆహా మహానందమే - ఇహపరంబులన్
మహావతారుండౌ - మా యేసు జన్మదినం ..ఆహా..

1. కన్యక గర్భమందు పుట్టగా - ధన్యుడువంచు దూతలందరు
   మాన్యులౌ పేద గొల్లలెందరో - అన్యులౌ తూర్పు జ్ఞానలెందరో
   నిన్నారాధించిరే ..హల్లేలూయ.. ..ఆహా..
2. యెహోవా తనయా - యేసుప్రభూ - సహాయుడా
   మా స్నేహితుడా ఇహపరంబుల ఓ ఇమ్మానుయేల్ మహానందముతో
   నిన్నారాధింతుము ..హల్లేలూయ.. ..ఆహా..
3. సర్వేశ్వరున్ రెండవ రాకడన్ - స్వర్గంబు నుండి వచ్చు వేళలో
   సర్వాత్రిక  సంఘంబు భక్తితో - సంధించి నిన్ స్తోత్రించు వేళలో
   నిన్నారాధింతుమో ..హల్లేలూయ.. ..ఆహా..

**Song : 93**

1. శ్రీరక్షకుండు పుట్టఁగా
   నాకాశ సైన్యము
2. ఆ రమ్యమైన గానము
   ఈ వేళ మ్రోగును

| | |
|---|---|
| ఇహంబున కేతెంచుచు | సంతుష్టులైన భక్తులు |
| ఈ పాట పాడెను | ఆ ధ్వని విందురు |
| 'పరంబునందు స్వామికి | ప్రయాసపడు ప్రజలు |
| మహా ప్రభావము | దుఃఖంబు తీరఁగా |
| ఇహంబునందు శాంతిని | ఆ శ్రావ్యమైన గానము |
| వ్యాపింపనీయుఁడు' | ఈ వేళ విందురు |

3. పూర్వంబు దూతగానము
   భువిన్ వినంబడి
   రెండువేల వర్షములు
   గతించిపోయెను
   భూ ప్రజలు విరోధులై
   యుద్ధంబు లాడి యా
   మనోజ్ఞమైన గానము
   నలక్ష్యపెట్టిరి

**<u>Song : 94</u>**

రక్షకుండుదయించినాఁడఁట - మనకొరకుఁ బరమ - రక్షకుండుదయించినాఁడఁట = రక్షకుం డుదయించినాఁడు - రారె గొల్లబోయలార - తతణ మునఁబోయి మన ని - రీక్షణ ఫల మొందుదము ..రక్షకుండు..

1. దావీదు వంశమందు ధన్యుఁడు జన్మించినాఁడు = దేవుఁడగు యెహోవా
   మన - దిక్కుఁ దేరి చూచినాఁడు ..రక్షకుండు..
2. గగనమునుండి డిగ్గి - ఘనుఁడు గబ్రియేలు దూత = తగినట్టు చెప్పె
   వారికి - మిగుల సంతోషవార్త ..రక్షకుండు..
3. వర్తమానము జెప్పి దూత - వైభవమున పోవుచున్నాఁడు = కర్తను
   జూచిన వెనుక - కాంతుము విశ్రమం బప్పుడు ..రక్షకుండు..
4. పశువుల తొట్టిలోన - భాసిల్లు వస్త్రములజుట్టి = శిశువును గనుగొందు రని -
   శీఘ్రముగను దూత తెల్పె ..రక్షకుండు..

**Song : 95**

1. ఓ సద్భక్తులారా!
   లోకరక్షకుండు
   బెత్లెహేమందు నేఁడు జన్మించెన్
   రాజాధిరాజు
   ప్రభువైన యేసు
   నమస్కరింప రండి
   నమస్కరింప రండి
   నమస్కరింప రండి యుత్సాహముతో

2. సర్వేశ్వరుండు
   నరరూప మెత్తి
   కన్యకుఁ బుట్టి నేఁడు వేంచేసెన్
   మానవజన్మ
   మెత్తిన శ్రీ యేసూ
   నమస్కరింప రండి
   నమస్కరింప రండి
   నమస్కరింప రండి యుత్సాహముతో

3. ఓ దూతలారా!
   ఉత్సహించి పాడి
   రక్షకుండైన యేసున్ నుతించుఁడి
   పరాత్పరుండా
   నీకు స్తోత్ర మంచు
   నమస్కరింప రండి
   నమస్కరింప రండి
   నమస్కరింప రండి యుత్సాహముతో

4. యేసూ! ధ్యానించి
   నీ పవిత్రజన్మ
   మివేళ స్తోత్రము నర్పింతుము
   అనాదివాక్య
   మాయె నరరూపు
   నమస్కరింప రండి
   నమస్కరింప రండి
   నమస్కరింప రండి యుత్సాహముతో

**Song : 96**

1. దూత పాట పాడుఁడి
   రక్షకున్ స్తుతించుఁడీ
   ఆ ప్రభుండు పుట్టెను
   బెత్లెహేము నందునన్
   భూజనంబు కెల్లను
   సౌఖ్యసంభ్ర మాయెను
   ఆకసంబునందున
   మ్రోగు పాట చాటుఁడీ
   దూత పాట పడుఁడీ
   రక్షకున్ స్తుతించుఁడీ

2. ఊర్ధ్వలోకమందునఁ
   గొల్వఁగాను శుద్ధులు
   అంత్యకాలమందున
   ఓ యిమ్మానుయేల్ ప్రభో
   ఓ నరావతారుఁడా
   నిన్ను నెన్న శక్యమా!

కన్యగర్భమందున దూత పాట పాడుఁడీ
బుట్టినట్టి రక్షకా రక్షకున్ స్తుతించుఁడీ

3. రావె నీతిసూర్యుఁడా మృత్యుభీతి గెల్తురు
రావె దేవపుత్రుఁడా నిన్ను నమ్మువారికి
నీదు రాకవల్లను ఆత్మశుద్ధి కల్గును
లోక సౌఖ్య మాయెను దూత పాట పాడుఁడీ
భువివాసు లందఱు రక్షకున్ స్తుతించుఁడీ

**Song : 97**

క్రొత్త యేడు మొదలె బెట్టెను - మన బ్రతుకునందుఁ = క్రొత్త
మనసు తోడ మిరు - క్రొత్త యేటఁ బ్రభుని సేవఁ - దత్తర పడకుండఁ
జేయు - టత్తమోత్తమంబుఁ ..క్రొత్త..

1. పొంది యున్న మేలు లన్నియుఁ - బొంకంబు మిఱ - డెందమందు
స్మరణ జేయుఁడీ = యింందు మిరు మొదలు బెట్టు - పందెమందుఁ గెల్వ
వలయు - నందముగను రవినిఁబోలి - నలయకుండ మెలయకుండఁ ..క్రొత్త..

2. మేలు సేయఁ దడ వొనర్పఁగా - మిరెఱఁగునట్లు - కాలమంత నిరుడు
గడచెఁగా = ప్రాలుమాలు యుండకుండ - జాల మేలు సేయవలయుఁ –
జాల జనముల కిమ్మాను - యేలు నామ ఘనతకొఱకుఁ ..క్రొత్త..

3. బలము లేని వారు మయ్యును - బల మొంద వచ్చుఁ - గలిమి మిఱఁ
గర్త వాక్కున = నలయకుండ నడుగుచుండ - నలగకుండ మోద మొందు -
బల మొసంగు సర్వవిధుల - నెలమి మి రొనర్చుచుండఁ ..క్రొత్త..

**Song : 98**

పల్లవి : ఇన్నేల్లు ఇలలో ఉన్నాము మనము
చల్లని దేవుని నీడలో
గతియించి పోయె కాలం
స్మరించు యేసు నామం
సంతోషించు ఈ నవోదయం

1. లోకమే నటనా ఆలయం
జీవితమే రంగుల వలయం ..2..
పరలోకమే మనకు శాశ్వతం
పరలోక దేవుడే నిత్యజీవం
ప్రేమ మాయదు ఆ పరమత్ముడె
పదిల పరచేలే రక్షణ భాగ్యం ..2.. ..ఇన్నేల్లు..

2. మారు మనస్సు మనిషికి మార్గం
పశ్చతాపం మనస్సుకు మోక్షం ..2..
నీ పూర్ణ హృదయం తో మోకరిలుమా
నీ పూర్ణ ఆత్మతో ప్రార్ధించుమా
పరిపూర్ణనుడె పరిశుద్ధ ఆత్మడె
కరునించులే నున్ను కలకాలం ..2.. ..ఇన్నేల్లు..

**Song : 99**

పల్లవి: ఈ ప్రార్ధన వినుము దేవా
ఏ ప్రార్ధనైన వింటావుగా
ప్రతి ప్రార్ధన నీసన్నిఢిలో
దూపమై చేరని (2)
ఈ ప్రార్ధన వినుము దేవా
ఏ ప్రార్ధనైన వింటావుగా

1. జాబెజు ప్రార్ధన నె చేసెదన్
నిశ్చయముగ నన్ను దివించైయా
నా సరిహద్దులను విశాల పరచి
నీ చేయి నాకు తోడుగవుంచి
ఏ కీడు రాకుండ నన్ను తప్పించుమయా
ఈ చిన్న ప్రార్ధన ఆలకించి నాపైయా (2) ||ఈ||

2. దావీదు ప్రార్ధన సెచేసెదన్
దీనుడనై దుఃఖముతో (2)
నన్ను మార్చు కోనుము నీకిష్టిటుడిగా
నన్ను చేసుకోనుము నీ హృదయాను సారుడిగా (2) ||ఈ||

**Song : 100**

పల్లవి: స్తోత్రముతో స్తుతి గానం
కీర్తించెదం ప్రభును (2)
ఆనందముతో అర్భాటముతో
ఆరాధించెదము ప్రభును (2)
హల్లేలుయా హల్లేలుయా హల్లేలుయా హల్లేలుయా

1. సింహాస ఆసీనుడైన ప్రభువు
తేజో మహిమతోవున్నావు (2)
దేవ దూతలాచే స్తుతింప చున్నాడు (2)
స్తుతులకు పాత్రుడు (2)
సజీవులే స్తుతించెదరు
హల్లేలుయా హల్లేలుయా హల్లేలుయా హల్లేలుయా
హల్లేలుయా హల్లేలుయా హల్లేలుయా హల్లేలుయా

2. మహిమ పూర్ణుడు మన యేసు ప్రభువు
మహిమతో రానై యున్నాడు (2)
కడ బూర మ్రొగగా
కొనిపోవ రానై యున్నాడు (2)
స్తుతులకు పాత్రుడు (2)
సిద్ధపడిన వారే వెళ్ళెదరు
హల్లేలుయా హల్లేలుయా హల్లేలుయా హల్లేలుయా
హల్లేలుయా హల్లేలుయా హల్లేలుయా హల్లేలుయా ||స్తోత్ర||

**Song : 101**

పల్లవి: ఆశ్చర్యమైన యోహోవ
నినె ఆరాధించెద నేను
అద్భుత కరుడవు దేవా
నీన్ను కీర్తించి కోనియాడెదను (2)
ఆశ్చర్యమైన యోహోవ
నినె ఆరాధించెద నేను

1. రాజులకు రరాజువు నీవు
ప్రభువులకు ప్రభుడవు నీవు (2)
పాపులా కోరకు పరమును వీడి వెలిసావు (2)
రక్షణ నోసగిన నీకు
అనునుత్యము స్తోత్రమే గీతం ||ఆశ్చర్య||

2. ప్రభువ నిన్ను కొనియాడెదను పూర్ణ ఆత్మతో
ప్రభువ నిన్ను పూజించెదను పూర్ణ మనస్సుతో
నీ సన్నిధిలో న్ సాక్షిగా నిలబెట్టు (2)
నన్ను నిలిపిన నీకు
నీన్ను కీర్తించి కోనియాడెదను ||ఆశ్చర్య||

**Song : 102**

నాకేమి కొదువ - నాధుఁ డుండ నిఁక = శ్రీ కరుండగు దేవుఁడే నా -
శ్రేష్ఠ పాలకుఁడు - నా - యేక రక్షకుఁడు గనుక ..నాకేమి..

1. తనిని దీరన్ మే - ళ్లనుభవింప - నేను = నను సదా మేళ్లనెడి పచ్చిక -
నదిమి మృదువుగఁ - బండు - కొనఁ జేయును గనుక ..నాకేమి..

2. ఎంత శోధన - యెండ యున్న - నాకు = నెంతకు నోరిగర దెపుడు -
శాంత జలములు - నా - చెంతనే యుండున్ గనుక ..నాకేమి..

3. తప్పిపోయిన నన్ - దారిం బెట్టి - నన్ను = తెప్పరిల్లఁజేసి నాకుఁ దీరు
నలసటను - నా - తప్పు మన్నించున్ కనుక ..నాకేమి..

**Song : 103**

పల్లవి : యెహోవ నాకాపరి .. యెహోవ నా ఊపిరి, నాకు లేమి, ఏమి

లోయలలో .. లోతులలో యెహోవ నా కాపరి

సంద్రములో .. సమరములో యెహోవ నా కాపరి

1. పచ్చిక గల చోట్ల .. నన్ను పరుండజేయును ..2..

శాంతికరమైన జలములకు .. నన్ను నడిపించును ..2.. ..లోయలలో..

2. గాడాంధకారపు లోయలలో .. సంచరించినను ..2..

అపాయమే కలుగదు నాకు .. నీ తోడు నాకుండగు ..2.. ..లోయలలో..

3. చిరకాలము నేను .. యెహోవ సన్నిధిలో ..2..

నివాసముండెదను నేను .. నిత్యము జీవింతును ..2.. ..లోయలలో..

**Song : 104**

పల్లవి : నా దాగు చోటు నీవె, నా ఆశ్రయ దుర్గమా ..2..

నా కేడెము కోట నీవె, నా కేడెము కోట నీవె

నా రక్షణ శృంగమా ...

1. నీవే ప్రభుడవు, నీవే నా కాపరి ..2..

కను పాప వలె నను కాపాడును ..2..

నీ నీడలో నను దాయును ..2.. ..నా దాగు చోటు..

2. నీవే దయళుడవు, దాక్షిణ్య మూర్తివి ..2..

దీర్ఘ శాంతుడా, కృపామయా ..2..

నిత్యము నిన్ను స్తుంతించెదము ..2.. ..నా దాగు చోటు..

3. ఆశ్చర్య కరుడవు, అద్భుత కరుడా ..2..

అద్వితీయుడా, నా ఆశ్రయమా ..2..

ఆధారం నీవె ప్రభూ ..2.. ..నా దాగు చోటు..

**Song : 105**

పల్లవి : దేవుని ఉపదేశములను మిరు ఆలకించుడి ..2..

ఆయన మహోపదేశములు అనుదినము అనుసరించుడి ..2..

1. దేవుని మార్గములను విడిచి, దేవుని శాసనములను
ద్రోహులైన వారలార, క్షమియించును మన దేవుడు ..2.. ..దేవుని..
2. దేవుని మాటలను వినని, దేవుని ఆజ్ఞలు గైకొనని ..2..
నేటి యువతి యువకులను, రక్షించును మన దేవుడు ..2.. ..దేవుని..

**Song : 106**

పలావి : దేవుని ఉపకారంబులలోన దేనిని మరువకుము
ఆయన చేసిన మేలులన్నియు ..2..
అనుదినమును తల పోయుము
1. నిరాశతో మనమున్నపుడు, నిరశించి పడి ఉన్నప్పుడు ..2..
మరణ చ్ఛయలో ఉన్నప్పుడు ..2..
మరువకుండా కాపాడెనుగా .. దేవుని..
2. వ్యదులలో మనమున్నప్పుడు, భాధలలో మనమున్నప్పుడు ..2..
వ్యధుల భాధల తొలగించి ..2..
మరువకుండా కాపాడెనుగా .. దేవుని..

**Song : 107**

1. శుద్ధి, శుద్ధి, శుద్ధి! సర్వశక్తి ప్రభు
ప్రాతఃకాలస్తుతి నీకే చెల్లింతుము
శుద్ధి, శుద్ధి, శుద్ధి! కృపగల దేవా!
ముగ్గురైయుండు దైవత్ర్యేకుఁడా!
2. శుద్ధి, శుద్ధి, శుద్ధి! అని పరమందుఁ
బరవాసు లెల్ల నిన్నే శ్లాఘింతురు
శెరపుల్ ఖెరూబులు సాష్టాంగపడి
నిత్యుఁడవైన నిన్ నుతింతురు.
3. శుద్ధి, శుద్ధి, శుద్ధి! తేజరిల్లు దేవ
పాపి కన్ను చూడలేని మేఘ వాసివి
అద్వితీయప్రభు, నీవుమాత్రమేను

కరుణ, శక్తి, ప్రేమరూపివి.

**Song : 108**

పల్లవి: తనువు నా దిదిగో గై - కొనుమి యో ప్రభువా నీ - పనికిఁ బ్రతి
ష్ఠించుమి = దినములు క్షణములు - దీవసికొని యని నీదు - వినతన్ బ్రవ
హింపఁ జే - యను శక్తి నీయుమి .. తనువు..

1. ఘనమైన నీ ప్రేమ - కారణంబున నీకై - పనిచేయఁ జేతు లివిగో =
యనయంబు నీ విషయ - మై సొగసుగాఁ జురుకు - దినముతోఁ బరుగెత్త -
వినయ పాదము లివిగో ..తనువు..
2. స్వర మిదిగో కొనుమి - వరరాజ నిను గూర్చి - నిరతమ్ము పాడనిమ్ము =
మరియు పెదవు లివిగో - మహనీయమైన నీ - పరిశుద్ధ వార్తతోఁ = బరి
పూర్ణముగ నింపు ..తనువు..
3. వెండి పసిండి యివిగో - వీస మైనను నాకై - యుండవలె నని కోరను =
నిండైన నీ యిష్ట - నియమంబు చొప్పున - మెండుగ వాడఁ బరి - మితియౌ
జ్ఞానం బిదిగో ..తనువు..